# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

## - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు శుక్ర వారం పరిశ్రమల శాఖ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ఒకరికి ట్రాన్స్పోర్ట్ సెక్టర్ కింద ఒక కార్, ,షెడ్యూల్డ్ తెగల వారికి ఇద్దరికీ కార్, ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ వాహనాలకు, ,పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ లో ఆమోదం తెలిపారు.ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో కనీస సదుపాయాలు సంబంధించి చిన్న చిన్న


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 22 మార్చి 2025 పేజీలు 8


# కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

## - బిసి బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని, బిసి బిల్లు అసెంబ్లీలో ఆమోదించడం హర్షించదగ్గ విషయమని మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్ దాస్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీల పక్షాన నిలబడ్డ పార్టీ లేదని అది కాంగ్రెస్ పార్టీ ఒకటే అని అన్నారు, ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించే రోజు అని బీసీలు రాజకీయంగా, విద్య, ఉద్యోగ లతోపాటు ఆర్థికంగా సామాజికంగా లబ్ధి పొందుతారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కళ నెరవేరిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన చేయని పనిని ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ధైర్యంగా బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ధైర్యంగా చట్టసభలలో ఆమోదింప చేసిందని ఇది ప్రజలు గమనించాలని కోరారు. దశాబ్దాలుగా బీసీ వర్గాలు ఎదురుచూస్తున్న 42శాతం రిజర్వేషన్‌బిల్లు బీసీల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. బహుజన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ , మాజీ జెడ్పిటిసి హరిదాస్, పెద్దయ్య యాదవ్, గోపాల్, సైదులు యాదవ్, శేఖర్, లక్ష్మయ్య, శశి కుమార్ గౌడ్, ఉన్నారు.

# తొలిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష

## - 99.70% విద్యార్థులు పరీక్షకు హాజరు

## - పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్జెడి, డిఇఓ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా ముగిసిందని,నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 60 పరీక్ష కేంద్రాల్లో 10,557 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 10,528 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. తొలిరోజు 99.70శాతం మంది పరీక్ష కు కాగా 29 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సిఎన్ఆర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను డీఈఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ తనిఖీ చేశారు. పట్టణంలో 7 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో జరిగిన తొలి రోజు మొదటి భాష పరీక్షా ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని డిఇఓ తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ పి అమరేందర్, కల్వకుర్తి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు ప్రాంతీయ విద్యా సంచాలకులు, పదవ తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి తనిఖీ చేశారని, 4 టీములతో పర్యవేక్షణాధికారులు జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలను తొలిరోజే తనిఖీ చేసి పదో తరగతి పరీక్షలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు డిఇఓ తెలిపారు. మొదటిరోజు పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అంతకు ముందు ఉదయం 8 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 18 పోలీస్ స్టేషన్లో పరిధిలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులకు పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాల తరలింపుతో పాటు పరీక్షల విధుల నిర్వహణ బాధ్యతలతో పాటు పరీక్షల అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా సీల్ చేసి ఎంపిక చేసిన పోస్ట్ ఆఫీస్ లో అందజేసే వరకు అధికారు లు పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు స్పష్టమైన ఆదేశాలను డిఇఓ జారీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్షలను అత్యంత జాగ్రత్తగా కొనసాగించాలని పలు సూచనలు సూచించారు. పరీక్షల నిర్వాహణలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, మండల విద్యాధికారులు శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, చంద్రుడు నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్షన్ క్లర్క్ సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా నవీకరణకు పార్టీలు సహకరించాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్య త అందరిదీ అని ఆమె తెలిపారు.గత సంవత్స రం నవంబర్ నుండి ఈ నెల 20 వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు నారాయ ణపేట నియోజకవర్గంలో ఫారం 6 ద్వారా 1294 దర ఖాస్తులు రాగా 1068 విచార ణ పూర్తి చేశారని, 48 పెండిం గ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 169 రాగా 141 విచారణ జరిగిందని 8 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1529 దరకాస్తులు వచ్చాయని వాటిలో 1359 విచారణ పూర్తి కాగా 71 పెండింగ్ ఉన్నాయన్నారు. మిగతావి తిరస్కరణకు గురయ్యాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షా లోమ్ తెలిపా రు. అలాగే మక్తల్ నియోజ కవర్గంలో ఫారం 6 ద్వారా 1690 దరఖాస్తులు వచ్చా యని వాటిలో ఇప్పటి వరకు 1269విచారణ పూర్తి కాగా 147 పెండింగ్ ఉన్నట్లు తెలి పారు. ఫారం7 ద్వారా 332 దరఖాస్తులు రాగా,233 విచా రణ పూర్తికాగా, 26 పెండింగ్ లో ఉన్నాయని, అలాగే చిరు నామా మార్పు కోసం 1908 దరఖాస్తులు రాగా, 1625 విచారణ పూర్తికాగా, 156 పెండింగ్ లో ఉన్నాయని, మిగతావి తిరస్కరణకు గురయ్యాయని ఆయన వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఏజెంట్లను నియమించి జాభితా అందచే యాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదు పరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చ డం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీ య పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివ రాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛ నీయ పరిస్థితులు తలెత్తకుండాసహకరించాలని ఆయన కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కునువినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్రనాయక్, డిటీ బాల్ రాజ్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న, రాణి దేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, పోషల్ వినోద్, సలీం, వెంకట్రాంరెడ్డి, అశోక్, అజయ్, వె%శీ%కటేశ్, తాహిర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న నిర్మాణమును మార్చి చివరి నాటికి పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ ఫండ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించిన 44 పాఠశాలల్లో, ఈడబ్ల్యుఐడీ సిటీ కేటాయించిన 20 అంగన్వాడీ భవనాల్లో, ఆర్ అండ్ బి కి కేటాయించిన నాలుగు అంగన్వాడి భవనాల్లో మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో ఎఫ్ డి ఆర్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల పనులు కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయడమే కాకుండా వాటికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక మన ఊరు మనబడి కి సంబంధించి తుది దశకు చేరుకుని బిల్లులు రాక పెండింగ్లో నిలిచిపోయిన పాఠశాల భవనాలను గుర్తించి వాటిని వేగంగా వాడుకలోకి తెచ్చేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఆర్ అండ్ బి డి ఈ సీతారామస్వామి, ఈడబ్ల్యుఐడీసీ ఈఈ, ఆయా శాఖల డి ఈ లు ఏఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పనులు ఉంటే చేయాలని టి.జి. ఐ. ఐ.సి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, ఎల్.డి.యం. భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, టి.జి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో, 12కళ్యాణలక్ష్మి చెక్కులను,తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు కోట్ల రాజేష్,నవాజ్ రెడ్డి,మచ్చేందర్,నరసింహులు,గోపాల్ యాదవ్, చెన్నయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశాలకు ఆహ్వానం

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో ఉన్న బిసి, బాలుర, బాలికల, మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బీసీ మహాత్మ జ్యోతి బాపులే బాలుర బాలికల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి, ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి ఆంగ్ల మీడియంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశ ప్రకటన వెలువడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ ,ఓసి, ఈబీసీ,లకు చెందిన తెలంగాణ కు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కెటి దొడ్డి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాసరావు తెలిపారు. ఆన్లైన్లో మార్చ్ 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరడమైనది.

## చలివేంద్రం ప్రారంభించిన యువ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంత గానో ఉపయోగ పడతాయని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగాపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి కళావతి , గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సదానందం, నరేష్ రెడ్డి, హన్మంతు, గోవింద్ రెడ్డి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు టాక్స్. ఇన్సూరెన్స్ ఫిట్నెస్. పొల్యూషన్ లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు

### - మార్చి 31 వరకు స్పెషల్ డ్రైవ్

### - జిల్లా రవాణా అధికారి బి మానస



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదేశాల ప్రకారం వనపర్తి జిల్లా ప్రవాణా శాఖ అధికారి బి మనసా నేతృత్వంలో వనపర్తి జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని కావున వానదారులు తమ వాహనాలకు సకాలంలో ప్రభుత్వ రోడ్డు ట్యాక్స్ చెల్లించాలని చెల్లించని వాహనదారులు సంబంధించిన ఫిట్నెస్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ మొదలగునవి ఎలాంటివి పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని మార్చి 31 తేది లోపు రోడ్డు టాక్స్ లేనియెడల వాహనాల టాక్స్ ప్లేట్ వానాలను సీజ్ చేయబడునని డిటిఓ మానస హెచ్చరించారు.

## ఈద్గా మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని అమరచింత మున్సిపాలిటీ లోని ఈద్గా, మసీదుల వద్ద పారిశుధ్య పనులను చేపట్టాలని ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పురపాలక కమిషనర్ రవి బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ నాయకులు అన్సార్, అశ్వక్ లు మాట్లాడుతూ పట్టణంలోని ముస్లింలు ప్రార్థన చేసే ఈద్గా దగ్గర పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో నిండుకొని ఉన్నదని పేర్కొన్నారు. రాబోయే పండుగ సందర్భంగా ముస్లింలందరూ ఈద్గా దగ్గర నమాజ్, ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు కావున మున్సిపాలిటీ సిబ్బందిచే ఈద్గా దగ్గర పారిశుధ్య పనులు చేపట్టాలని కమిషనర్ కు కోరారు. అలాగే పట్టణంలోని మసీదుల దగ్గర పారిశుద్ధ్య పనులను చేపట్టి వీధి దీపాలు వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని కమిటీ నాయకులు కోరారు. రంజాన్ పండుగ వేళ ఈద్గా దగ్గర మంచినీటి సౌకర్యం, టెంట్లు వేసేందుకు కృషి చేయాలని పురపాలక అధికారులకు వారు కోరారు. ముస్లిం కమిటీ నాయకులు ఖాషిం, అక్బర్, సిద్ధిక్, నిస్సార్ పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల ఫిర్యాదు పై డి.ఎస్.పి. విచారణ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ రవిబాబు, సిపిఎం పార్టీ నాయకుల మధ్య జరిగిన వివాదస్పద పరస్పర అట్రాసిట్ కేసులపై శుక్రవారం అమరచింతలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు విచారణ చేశారు. ఈనెల 18న మాజీ వైస్ చైర్మన్ జిఎస్ గోపి కులం పేరుతో దూషించారని పురపాలక కమిషనర్ రవిబాబు అమరచింత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే కమిషనర్, మేనేజర్, వార్డ్ ఆఫీసర్ లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. రాజు పోలీస్ స్టేషన్లో అదే రోజు తనపై కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్లో పరస్పర అట్రాసిట్ కేసులను విచారించేందుకు డిఎస్పి వెంకటేశ్వర్ రావు, సీఐ శివకుమార్, ఎస్సై సురేష్ లు విచారణ చేపట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మాజీ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, ఎస్. రాజు లను పోలీస్ స్టేషన్కు పిలిపించి డిఎస్పి వెంకటేశ్వరరావు కేసు పై విచారించారు. అదేవిధంగా పురపాలక కార్యాలయంలో మేనేజర్, వార్డ్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్ లను డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

## అసంఘటితరంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా -సిఐటియు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు, బీడీ కార్మికులు ట్రాన్స్పోర్ట్, హామాలి, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నకు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు అయితే ఈ మహా ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సిఐటియు నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. శుక్రవారం రోజు ఉదయమే నారాయణపేట లో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం, దామరగిద్దలో సీఐటీయూ నాయకుడు జోషిని అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లకు తరలించడం దారణమని విమర్శించారు . అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

## బాస్కెట్బాల్ కోర్టు నిర్మించాలని వినతి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలో అన్ని క్రీడలలో నిష్ణాతులైన క్రీడాకారులు ఉన్నారు బాస్కెట్బాల్ కోర్టు లేనందున ఈ క్రీడలో పాల్గొనలేకపోతున్నారని కావున బాస్కెట్బాల్ కోర్టు ధన్వాడ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో మరియు కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో కొండాపూర్ లో బాస్కెట్బాల్ కోర్టును నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కి డాక్టర్ రామ్మోహన్ గౌడ్ ఫిజికల్ డైరెక్టర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కేజీబీవీ హాస్టల్లో విద్యార్థులకు ఎగ్జామ్ కు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్ను లు పంపిణీ చేసిన మదనాపురం బీసీ పొలిటికల్ అధ్యక్షులు మహేందర్ నాయుడు మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాల కన్నా మెరుగైన విద్య అందిస్తున్నారని ఇక్కడ టీచర్స్ మంచి విద్య బోధన అందిస్తున్నారని టీచర్స అందరిని అభినందించారు. ఆహ్లాద వాతావరణం ఉండటం చాలా సంతోషకర మన్నారు. ఉత్తీర్ణత సాధించాలని హాస్టల్ కు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. హాస్టల్ కోసం ఎన్నో సమస్యల మా దృష్టికి వస్తే బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే విధంగా పోరాటాలు చేశాము అదేవిధంగా ముందు ముందు ఏ కార్యక్రమాలు గాని చేయటానికి బిసి పొలిటికల్ జేఏసీ ముందు ఉంటుంది అని మహేందర్ నాయుడుఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎ,బాలరాజ్ , షేక్ అశోక్, చంద్రశేఖర్,రాజ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం భోజనం అందజేయాలి

### - సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను తనిఖీ

### - ఎంపీడీవో చంద్రశేఖర్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం లింగాలలోని సాంఘిక సంక్షేపం బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం. స్టాక్ రిజిస్టర్. కూరగాయలు. వంట సామాగ్రి వస్తువులు . బియ్యం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే చూడాలన్నారు.గురుకులంలో 682 మంది విద్యార్థులు ఉన్నారని భోజన సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నీటి వసతి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త పాటించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంతో సెంటర్లో విద్యార్థులకు నీటి వసతి అందుబాటులో పెట్టాలని కోరారు. గురుకుల పాఠశాల లో చదివే ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులు మధ్యాహ్న భోజన పరిశీలించి విద్యార్థులతో కూర్చొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ బాబయ్య. కేర్ టేకర్ పద్మ తదితరులున్నారు.

## సింగారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కార్యదర్శి మంజుల



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల సింగారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఎస్సీ కాలనీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామ కార్యదర్శి మంజుల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులను ప్రారంభించారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మన్ననూర్ గ్రామంలో గ్లోబల్ అక్షరాభ్యాసం పాఠశాల నందు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం శ్రీనివాసులు తెలిపారు , స్వయం పాలన దినోత్సవం లో డీఈవో గా ఆంజనేయులు, ఎంఈఓ గా అఖిల్, ప్రధానోపాధ్యాయులుగానిత్యమీన ,వ్యవహరించార ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ, ఉపాధ్యాయులు జయమాల, రాధా, భవాని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకటే దేశం ఓకే ఎన్నికలు రావాలి

### - స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఒకటే దేశం ఓకే ఎన్నికలు రావాలని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ ఒకటే దేశం ఓకే ఎన్నికలతో దేశాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధికి రుణాలు అందే అవకాశం వస్తుందన్నారు, ఒక్కోసారి ఒక్కో రాష్ట్ర ఎన్నికలతో 800రోజులు ఎన్నికలకే వృధా అవుతున్నాయని ఒకే సారి ఎన్నికల వలన ఓటు శాతం పెరుగుతుందని ఉచిత హామీలు ఉండకుండా ప్రజల్లో నిజమైన నాయకుడిని ఎంచుకునే అవకాశం ఉంటుందన్నారు, ఓటుకు నోటు అనే వ్యవస్థ తొలిగిపోతుందని శివ కుమార్ వివరించారు. ఒకే సారి ఎన్నికల కొసం యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత సంతకాలు చేసి సంఘీభావం తెలిపారు, ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవ బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన బాలుర వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేల్, పెన్సిల్, చాక్మర్,ఎల్లెజర్ తదితర వాటిని శుక్రవారం పంపిణీ చేశారు. పరీక్షలు రాసే విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని ఏకాగ్రతతో ఉపాధ్యాయులు సూచించిన విధంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థుల చక్కటి ఉజ్వల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదని కాబట్టి విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో రాణించే విధంగా కృషి చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ లో అగ్నిమాపక సిబ్బంది విద్యా ర్థులతో అగ్ని ప్రమాదాలు జరగడం వలన జరిగే నష్టాలను గురించి వివరించారు, పట్టణంలో బట్టల దుకాణాలు, పెద్ద షాపులు, స్పిన్నింగ్ మిల్స్, షార్ట్ సర్క్యూట్, ఇల్లు తగలబడిపోవడం, ఇలాంటి వాటికి ఫైర్ ఇంజన్ తో నీళ్లు చల్లి ప్రమాదాలను నివారించామని. ఫైర్ ఇంజన్ తో ఎలాంటి మంటలనైనా ఆర్పగలమని, గత కొన్ని రోజులుగా చాలా ప్రమాదాలను నివారించామని ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది విద్యార్థులకు ప్రమాదాల గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్ : డి.ఎస్పి వై. మొగిలయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షి టీమ్ నం 8712670312కు కాల్ చేసి సమచారం అందిస్తే వేధించే వారనీ షి టీమ్ బృందాలు భరతం పడతాయాని, మరియు సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ డి.ఎస్పి వై మోగిలయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు నందు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు షి టీమ్ ఆద్వర్యంలో నిర్వహించిన అవగాహాన కార్యక్రమానికి డీ.ఎస్పి ముఖ్యఅతిథిగాహాజరై ప్రసంగించారు. డి.ఎస్పి మాట్లాడుతూ షి టీం సేవల గురించి, వేదింపులకు గురై నప్పుడు షి టీం ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ మహిళలు తమ కాళ్ళ పై తాము ఆర్థికంగా నిలబడాలని, స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు. అలగే వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానం ను గురించి తెలియజేశారు. విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పోక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రావు, షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు , అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్ -డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడు భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య శుక్రవారం మధ్యాహ్నం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... నారాయణపేట మండల, పరిధిలోనీ రెద్య నాయక్ తాండలో ఈ నెల 20వ తేది నాడు జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ ( 20 ) నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ (20) మిదితండకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం పెద్దలు వివాహం చేశారు, కానీ నిందితుడినికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి యొక్క అన్న కూతురు కనుక వద్దని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుండి ఇద్దరు దూరంగానే ఉంటున్నారు. కాని నిందితుడినికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండెను. ఎలాగైనా శారు రాథోడ్ ని అడ్డు తొలగించుకోని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఈ నెల 19 నాడు రాత్రి అందాజ 8 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్ తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టిగా. నిందుతుని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడ్డుతున్నావు అని అడుగాగ, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 10గం. సమయంలో నిందుతుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైనా తన భర్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్ళి గొడవ పెట్టుకొని,ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపాయింది. ఇట్టి నేరం తన మిధకు రాకుండా ఆమె చనిపొయిన తరవాత చిరెతో పూరివేసుకోన్నట్లు నమ్మించడానికి , ఎదో పురుగుల మందు తాగి మరణించిందని నమ్మించడానికి ప్రయత్నం చేసినాడు కానీ అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు నిందితుడు శుక్రవారం రోజు నారాయణపేట పట్టణంలో బారంబవి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీర ను స్వాధీనం చేసుకోనీ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డినీ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లునీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

## ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై ఆంక్షలు ఎత్తివేయాలి

### - ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కమిటీ డిమాండ్




**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** ఎస్ఎఫ్ఐ పియు కమిటీ ఆధ్వర్యంలో పీజీ కళాశాల ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పి యు ఎస్ ఎఫ్ ఐ అధ్యక్ష కార్యదర్శులు బతిని రాము, రాజేష్ లు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ గత కొన్ని రోజుల క్రితం విద్యార్థుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా సర్కిలర్ విడుదల చేశారని ఈ సర్కులర్ విద్యార్థుల అభిప్రాయాలకు భిన్నంగా ఎలాంటి ధర్నాలు రాస్తారోకోలు,నిరసన కార్యక్రమాలు సభలు, సమావేశాలు నిర్వహించొద్దని అన్ని విభాగాల అధిపతులను ఆదేశించారని దీనికి వ్యతిరేకంగా శాంతియుత పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం ఖండిస్తున్నామని దేశ స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ పోరాటం దాకా ఉస్మానియా విద్యార్థుల విరోచితమైన త్యాగాలు ఉన్నాయని వీటిని గౌరవిస్తూ ఆ సర్కులర్ను వెంటనే వెనక్కి తీసుకోవాలని వీసీ నీ డిమాండ్ చేశారు. అసలు ఈ నిర్ణయం ప్రభుత్వాన్నిదా? ఓయూ దా? అనేది ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కోరారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలను వేలం వేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని, అనేక రకాల చెట్లను తొలగించడం ద్వారా పర్యావరణానికి భంగం కలుగుతుందని జంతువుల మనగడ ప్రశ్నార్థకంగా ఉంటుందని సాంకేతిక రంగానికి అనుకూలంగా అనేక భవన నిర్మాణాలు విద్యార్థులకు అందుబాటులో ఉండవని కావున ఈ భూముల పరిరక్షణ కోసం ఎచ్ సి యు విద్యార్థులు చేస్తున్నటువంటి పోరాటానికి ఎస్ఎఫ్ఐ అండగా ఉంటుందని వారు తెలిపారు. పియు ఉపాధ్యక్షుడు సాయి అభినవ్, సరిత అరవింద్ మచందర్, బుగ్గప్ప,శివ,లక్ష్మి,శివలీల పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ ఎం



**పాలమూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం మాచన్ పల్లి గ్రామంలో జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ తో కలిసి ఇండ్లు లేని కుటుంబాలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించి అండర్ డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకు 12,500 ఆత్మీయ భరోసా, రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వృద్ధాప్య వితంతు వికలాంగుల చేతివృత్తుల పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని,ఉపాధి పనులు సత్వరమే ప్రారంభించాలని రైతు భరోసా పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని పరిష్కారం లేదంటే ఏప్రిల్ మొదటి వారంలో మండల కార్యాలయాల ముందు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు వి హనుమంతు, భగవంతు, దున్న ఖాదర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈత సరదా బాలిక ప్రాణం తీసింది : నీట మునిగి చెంచు గిరిజన బాలిక దుర్మరణం



**లింగాల, మేజర్ న్యూస్:** ఆటవిడుపుగా ఆడుకోవడానికి వ్యవసాయ పొలంలోని బావి వద్దకు చెల్లెలితో కలిసి వెళ్లిన ఒక బాలిక ఈత రాక నీట మునిగి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని కొత్తచెరువు తాండ శివారులో వ్యవసాయ పొలంలో శుక్రవారం జరిగింది. కొత్తచెరువు తాండ గ్రామానికి చెందిన చెంచు గిరిజన బాలిక కాట్రాజు సలేశ్వరీ (14)కు ఈత సరదా కాస్త ప్రాణం తీసింది. నీట మునిగి ఒకరు మృత్యువు ఒడిలోకి చేరడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం కొత్తచెరువు తాండ లో ఆనందంగా కేరింతలు కొడుతూ ఆడుకుంటూ సమీపంలోని వ్యవసాయ పొలంలోని బావి వద్దకు పిల్లలు వెళ్లి ఆడుకున్నారు.చెల్లెలుతో కలిసి బావివద్దకు వెళ్లిన సలేశ్వరీ స్నానం చేయడానికి, ఈత సరదా తీర్చుకునేందుకు వెంట తెచ్చుకున్న దుస్తులను ఒడ్డుపై ఉంచి నీటిలో దిగింది. వేరుశనగ పంటకు నీటి కై తవ్విన గోతిలో కాస్త దూరంలో లోతుగా ఉండడంతో ఈతరాని బాలిక నీట మునిగి మృతి చెందింది. ప్రధాన రహదారి పక్కనే వ్యవసాయ పొలంలో గల ఈ బావి వద్ద పిల్లలు ఆడుకుంటూ ఉండడం చూసిన గ్రామస్తులు వారిని బావి వద్దకు వెళ్లవద్దని వారించి వెళ్లిన కొద్దిసేపటికే ఈ ఘటన జరిగిందన్నారు. బాలిక నీట మునిగిన విషయాన్ని మృతురాలి చెల్లెలు గ్రామస్తులకు తెలపడంతో బావి నుండి బాలికను వెలికి తీశారు. అప్పటికే బాలిక మృతి చెందింది. మృతురాలి తల్లిదండ్రులు కాట్రాజు వీరస్వామి అంజమ్మలకు నలుగురు సంతానం కాగా ఇద్దరిని తమ వెంట తీసుకుని బతుకు తెరువు కోసం వేరే ప్రాంతానికి వలసకు వెళ్తూ సలేశ్వరి, నిరంజనమ్మ లను కెసి తండా లోని అమ్మమ్మ ఈదమ్మ వద్ద ఉంచారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు అందరిని కలిచి చేసింది. ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆలేరు పాఠశాల విద్యార్థులు ఎన్నిక

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరహరి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం మధుప్రియ డి రామ్ చరణ్ అనే విద్యార్థిని విద్యార్థి ఈనెల 23న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎన్నిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరహరి పిడి ఏ బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న స్థాయి నుంచే ఉన్నతమైన భావాలతో భావి భారత పౌరులుగా ఎదిగే విధంగా ఆలేరు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించే విధంగా ఉపాధ్యాయుల అందరి సహాయ సహకారాలు ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగు కోసం ఎంతైనా శ్రమించి ప్రభుత్వ పాఠశాల కే పంపించే విధంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహిం చాలని ఆయన అభినందించారు.

## కష్టజీవుల చెమట చుక్కనే కవిత్వం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కష్టజీవుల చెమట చుక్కనే కవిత్వమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ సింగ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కవితా దినోత్సవం పురస్కరించుకొని కవి రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యను మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఆంగ్ల భాషపై మక్కువతో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో మాతృభాషలో కవిత్వం రాస్తూ తెలుగు భాష మాధుర్యాన్ని, బావ వ్యక్తీకరణకు కవిత్వం తోడ్పాటును నేటి యువతకు గుర్తు చేస్తున్నాడని కొనియాడారు. అలాగే మండలం లోని గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కవులుగా రాణిస్తున్న ఉపాధ్యాయులు కొములయ్య. అశోక్ కుమార్ లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీతా ప్రతాప్, శశికళ, రాష్ట్ర మహనీయుల స్ఫూర్తి వేదిక చైర్మన్ రాజారాం ప్రకాష్ రత్నశేఖర్, మహమ్మద్, శ్రీకాంత్ రెడ్డి, ఇందుమతి, ప్రమీల తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల మేజర్ న్యూస్:** విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలోని విద్యా వనరుల (ఎంఆర్‌సి) లో ప్రత్యేకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క ఆధార్ అప్డేట్, పుట్టిన తేదీ,పేరు మార్పు తదితర సేవలను అందుబాటులో ఉంటాయని తెలిపాలు.ఆప్పార్ ఐడీ నందు నమోదు కాకుండా ఉన్నటువంటి విద్యార్థులు ఆధార్ అప్డేట్ మరియు ఇతర సమస్యలను ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని పూర్తి చేయాల్సిందిగా సూచించారు.

## అసంఘటితనంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా? సిఐటియు




**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు , బీడీ కార్మికులు ట్రాన్స్పోర్ట్, హామాలి, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నకు శుక్రవారం పిలుపునివ్వడం ఇచ్చారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు తెలిపారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, కోల్పూర్ నరసింహలను అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లకు తరలించడం దారణమని విమర్శించారు . కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

## ఎస్ఎల్ బిసి టన్నెల్ లో 28వ రోజు కొలిక్కి రాని 7 మంది కార్మికుల జాడ

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేటఅర్బన్ మేజర్‌న్యూస్:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో, టన్నెల్ ప్రమాద ప్రదేశంలోనీ %ణ 1, ణ% 2, ప్రదేశాలలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధికారులతో సమీక్ష నిర్వహించారు టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సహాయక బృందాల సహాయక చర్యలు ప్రధానంగా టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను కత్తిరించడం, అవి తొలగించడం, అలాగే టన్నెల్‌లో చేరిన నీటిని బయటకు పంపించే విధానంపై కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపారు. సహాయక బృందాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు టిబిఎంలోని కీలక భాగాలను ప్రత్యేకంగా కత్తిరించి, వాటిని తొలగించేందుకు అధునాతన యంత్రాలు ఉపయోగిస్తున్నామని, నిరంతరాయంగా ఈ ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెలిపారు. సహాయక బృందాలకు అవసరమైన ఆక్సిజన్ సిలిండర్లను నిరంతరాయంగా సరఫరా చేస్తున్నట్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లతో టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలపై ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ, కొనసాగించవలసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఉన్నతాధికారులు సహాయక బృందాల సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సహాయక చర్యల వేగాన్ని పెంచినట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు, కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్, ఎన్ డి ఆర్ ఎఫ్, అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హెూల్ మైనర్స్, అన్వి రోబోటిక్స్ , కేరళ రెస్క్యూ బృందం, జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

## సాధికార సంస్థ ద్వారా న్యాయ సలహాలు పొందండి : డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** న్యాయ సాధికార సంస్థ ద్వారా న్యాయ సలహాలు పొంది న్యాయం దక్కించుకోవాలని నారాయణపేట జిల్లా డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి తెలిపారు శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన ఉక్తూర్ మండలం పగిడిమారి , ఓబులాపూర్ గ్రామల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సురేష్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన పౌరులకు న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా రెండు ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగు తుందని అవి ఏమనగా ఉచితంగా న్యాయవాదిని నియమించుకునే ఏర్పాటు ఎటువంటి క్రిమినల్ కేసైనా ఎటువంటి ఫీజు చెల్లించ కుండా ఉచితంగా న్యాయ వాదిని నియమించుకుని అట్టి కేసును వాదించుకునే అవ కాశం ప్రస్తుతం మనకు అందు బాటులో ఉందని తెలియజే శారు దానితోపాటు 15100 ఈ నంబరు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ దీనికి ఎప్పు డైనా గానీ ఫోన్ చేసి ఉచితం గా న్యాయ సహాయము గాని న్యాయ సలహాలు గానీ పొందవచ్చని తెలియజేశారు దానితోపాటు వికలాంగులకు ఉపాధి అవకాశాలకు కావల సిన సమాచారం కోసం కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఈ సేవలు వినియోగించుకోగలరని తెలియజేశారు ఈ సమావే శంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కే సురేష్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లా డుతూ ప్రజలకు ఉన్న ప్రాథ మిక హక్కులు ప్రాథమిక విధులు వాటి యొక్క ఆచర ణ విధానాల గురించి తెలియ జేసి వాటిని ఏరకంగా మన ము వాడుకోవచ్చని విషయా ల గురించి తెలియజేశారు ఈ సమావేశంలో పి ఎల్ వీ బాలరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనే ప్రతి ఒక్క వస్తువుకు రసీదు తీసు కోవాలని ఒకవేళ తీసుకున్న వస్తువు సరిగ్గా పని చేయక పోతేవినియోగదారుల సంఘం లో కేసు వేసి నష్టప రిహారం పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో ఏఈఓ, పోలీస్ ఆధికారులు, పి ఎల్ వీలు, పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025 - ప్రారంభం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025 శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం మార్చి 21 మరియు మార్చి 22 2025 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ కె పద్మావతి పేర్కొన్నారు .మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల నుంచి 18 నుండి 25 సంవత్సరాల యువతి యువకులు 134 మంది పాల్గొని ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై మూడు నిమిషాలు మాట్లాడుతారని చెప్పారు .మహబూబ్ నగర్ నోడల్ జిల్లా నుంచి పదిమంది యువతి యువకులను రాష్ట్రస్థాయికి పంపిస్తారని తెలిపారు. ఈ ఎంపిక కమిటీలో జ్యూరీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి , టైటాస్ పాల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, వి కోట నాయక్ జిల్లా యూత్ ఆఫీసర్, పి.అరవింద్ యువజన సంఘం నాయకుడు, ఎల్ రాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మరియు ఇతర కళాశాలల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



**గండీడ్ మేజర్ న్యూస్:** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గండీడ్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పార్టీలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులగా పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విడతలవారీగా మంజూరైన ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకే ఇవ్వడం జరుగుతుంది అని, ఏ పార్టీకి చెందిన వ్యక్తులైన సరే వారికి ఇల్లు లేకపోతే కచ్చితంగా ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిట్లపల్లి మల్కయ్య, భగవంతు రెడ్డి,వెంకన్న గౌడ్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రావు, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,మాజీ సర్పంచ్ చిట్లపల్లి చంద్రకళ నరేష్, మాజీ ఎంపిటిసి బాలయ్య, మోర వెంకటయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, వేపూరి అమృతమ్మ,వేపూరి చెన్నమ్మ, అనిల్ కుమార్,హస్నాబాద్ వెంకటయ్య,గుముడాల చెన్నయ్య,చెక్క నర్సింలు, చంద్రయ్య,చిన్నమల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిండి ప్రాణం బలి

### - తాగుబోతుల అడ్డాగా మారిన కర్ని సబ్ స్టేషన్, పట్టించుకోని అధికారులు

### - మృతదేహంతో సబ్ స్టేషన్ ముట్టడించిన మృతుడి బాధితులు



**మక్తల్ మేజర్ న్యూస్** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలి అయిన సంఘటన మక్తల్ మున్సిపాలిటీలోని ఆరవ వార్డు చందాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. చందాపూర్ గ్రామానికి చెందిన చిన్న పి.వెంకటేష్ విద్యుత్ శాఖలో కాంట్రాక్టు పనులు నిర్వహిస్తుంటారు. అదే గ్రామానికి చెందిన సిరిపే మహేష్ వయస్సు 23 సం!! అనే యువకుడు కాంట్రాక్టర్ చిన్న పి.వెంకటేష్ కింద పని చేయడానికి మండల పరిధిలోని కర్ని గ్రామ శివారులో పర్మన్ దొడ్డి గ్రామానికి చెందిన ఒక వ్యవసాయ రైతు పొలంలో విద్యుత్ పనులు చేస్తుండగా లైన్మెన్ నింగప్ప చెప్పక ముందే కర్ని సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ తాగిన మత్తు మైకంలో ఎల్ సి రిటర్న్ చేయడంతో స్తంభంపై ఉన్న సిరిపే మహేష్ విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని కుటుంబ బాధితులు మండలంలోని సబ్ స్టేషన్ ముట్టడించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మృతుని కుటుంబంతో విద్యుత్ శాఖ సంఘాలు మాట్లాడి ధర్నాను విరమింపచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి పోలప్ప తల్లి భీమమ్మ, ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.



## ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**పాలమూరు మేజర్ న్యూస్:** 2024 -25 సంవత్సరానికి గాను విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే వారికి ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమ శాఖ డిడి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఉపకార వేతనాలు పొందేందుకుగాను అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు 08542 -220020 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## రమేష్ కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలి : సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో కళాశాల నిర్మాణం లో సెంట్రింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన 45 ఏండ్ల చుక్కని రమేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వరదగాలన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ రూరల్ మండలం గాజులపేట కు చెందిన రమేష్ సెంట్రింగ్ పనులు చేస్తూ రెండంతస్తుల పైనుంచి కిందపడి రమేష్ మరణించడంతో అతని నలుగురు పిల్లలు వీధిన పడ్డారని తెలిపారు.

## ఈనెల 26న తై బజార్, పశువుల సంత వేలం

**మక్తల్ మేజర్ న్యూస్** ఈనెల 26న మున్సిపల్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను పశువుల సంత, తై బజార్ వేలం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ యన్.శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల సంత వేలం డిపాజిట్ రెండు లక్షలు, తై బజార్ కు రెండు లక్షల యాభై వేలు ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఏదైనా జాతీయ బ్యాంకులో కమిషనర్ మఖ్తల్ మున్సిపాలిటీ పేరుమీద డిడి తీసి ఈనెల 25 న సాయంత్రం ఐదు గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ యన్.శంకర్ కోరారు.

## శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి జాతర మహోత్సవాల వాల్ పోస్టర్ విడుదల



**దామరగిద్ద మెజర్ న్యూస్:** మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో ఉగాదికి తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం రోజు జాతర మహోత్సవం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈనెల 29 తేదీన శనివారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు నాగేంద్ర స్వామి పూజ కార్యక్రమం 30 తారీఖున ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు జల్ది బిందె కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామి నైవేద్యం సమర్పించు ఊరేగింపు సాయంత్రం నాలుగు గంటలకు పూజ జాతర మహోత్సవం కార్యక్రమం జరుగునని తెలియజేశారు.

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నాలి



**మాగనూరు మేజర్ న్యూస్.**.మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్ల దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ప్లే కార్డులు ప్రదర్శించి ధర్నా కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు ఎన్ హెచ్ ఎం బడ్జెట్ ను పెంచాలని, ఆశా వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000/- లు ఇవ్వాలని అదేవిధంగా పి ఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ మూడో తరగతి ఉద్యోగస్తులుగా క్రమబద్ధీకరించాలి అదేవిధంగా వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ సెలవు మరియు వైద్య సెలవులను తప్పనిసరిగా ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి విరమణ ఉండరాదు సీనియార్టీ ప్రాతిపదికన ఆశ వర్కర్లను ప్రమోషన్స్ ఇవ్వాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి ఆశ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెడికల్ అధికారి డాక్టర్ అప్రోచ్ గారికి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ మాగనూరు మండల అధ్యక్షురాలు శాంతమ్మ బంగారమ్మ సత్యమ్మ రేణుక సుగుణ వెంకటమ్మ అంజమ్మ కృష్ణ మండల నాయకులు అనురాధ సుమిత్ర సంతోషమ్మ పద్మ నందిని తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు

## అంధ విద్యార్థుల పరీక్షా విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించా రు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం 7,597 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 7,565 మంది హాజరై,99.58% హాజరు శాతం నమోదయ్యిందని, 32 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అంధ విద్యార్థుల పరీక్షా తీరును పరిశీలించి, వారికి అందించిన సహాయ రచయిత (స్క్రైబ్), మౌలిక వసతులను సమీక్షిస్తూ, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఉత్సాహంగా యువ ఉత్సవం



**గద్వాల మేజర్ న్యూస్:** స్థానిక గద్వాల పట్టణంలోని ఎంఏఎల్ డిడిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆడిటోరియం నందు భారత ప్రభుత్వము యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన యువ ఉత్సవం 2025 చానా ఉత్సాహభరితంగా పురూతలూగి యువకులను కేరింతలను చేసింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ భాష మాట్లాడుతూ ప్రతి యువతీ యువకులు దేశం కోసము దీక్షిత్ భారత్ 2047డెవలప్మెంట్ కోసం అందరూ ప్రతి యువత తమ యొక్క తెలివితేటలను ప్రదర్శించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ఎదగాలని అభిప్రాయపడినారు. అలాగే పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువతి యువకులు చదువుతోపాటు ఆటలు పాటలు మరియు తమ యొక్క కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మన పాలమూరు కీర్తి ప్రతిష్టలు ప్రదర్శించాలని అన్నారు. అలాగే జిల్లా యువజన అధికారి కోట నాయక్ ప్రతి యువత సమాజ శ్రేయస్సు కోసం భారతదేశము ప్రపంచంలోనే గర్వపడే దేశంగా అవతరించాలని వీక్షిత్ భారత్ 2047 మన కీర్తి ప్రతిష్టలను అప్పటికి ముందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అనిల్ గౌడ్ మరియు రాజేంద్ర కుమార్ మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన యువతి యువకులు ఈ ప్రోగ్రాంలో పాల్గొని కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యక్రమాన్ని భారీ ఆనందాలతో ఉగ్రూతలతో విజయవంతం చేసినారు.

## 23న ప్రైవేట్ నర్సింగ్ హోం ఆల్ వర్కర్స్ యూనియన్ సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్, అన్ని ప్రైవేట్ క్లీనిక్ లో పని చేయుచున్న సర్సులు, ఆల్ వర్కర్స్ సమావేశాన్ని ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, ప్రైవేటు నర్సింగ్ హోమ్ నర్స్, ఆల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాబు మియా తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిల్లో పని చేయుచున్న సిబ్బంది తీవ్ర పని ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. వారికి రోజుకు 6 గంటల డ్యూటీ, నెలకు 4 వీక్ ఆఫ్ లు , ఏడాదికి 15 రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలతో పోల్చినప్పుడు వారికి యాజమాన్యాలు చెల్లిస్తున్న వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేట్ నర్సింగ్ హోమ్లలో పని చేయుచున్న సిబ్బంది కొరకు ఐ ఎన్ టీ యూ సీ అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. యూనియన్ అంటే కార్మికులకు గొడుగులాంటిదని, యాజమాన్యంతో ఏమైన సమస్యలు వస్తే మీ సమస్యలను యూనియన్ ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో పట్టణంలో అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో పని చేయు ఆల్ వర్కర్స్ , అన్ని ప్రైవేట్ క్లీనిక్లలో పని చేయువారు హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఫక్రుద్దీన్ ఖురేషి, అషు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఘనతే

### - డిఎస్.మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



**పెద్దమందడి మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు, ఏకగ్రీవంగా ఆమోదం పొందడం మాదిగ ఉపకులాలకు శుభదినం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిఎస్.మహేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్. మహేష్ మాట్లాడుతూ ఇది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న నేతృత్వంలో, సాధించుకున్న విజయమని కొనియాడారు. మాదిగ అమరుల త్యాగాలు, మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న, మరియు మాదిగ అమరవీరుల కుటుంబాలకు, సుధీర్ఘంగా 30 ఏళ్ల పాటు ఉద్యమం చేసిన ఎం ఆర్ పి ఎస్ ఉద్యమకారులకు, మంద కృష్ణ మాదిగకు అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయం. కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల సంక్షేమం. సీఎం రేవంత్ రెడ్డి అంటేనే ప్రజా పాలన. తెలంగాణ రాష్ట్రంలో 23 శాతం ఉన్న, బీసీ రిజర్వేషన్లు, నేడు 42 శాతం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని , గత 30 సంవత్సరాల నుండి, ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి, వారి కళలను, సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి నాగర్ కర్నూల్ ఎం పి. డాక్టర్. మల్లురవి కి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, బడుగు, బలహీన వర్గాల, దళిత వర్గాల ప్రజలు ప్రజా పాలన ప్రభుత్వాన్ని మరో పదేళ్లు దీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్. మహేష్ అన్నారు.

## పరీక్ష కేంద్రానికి స్వంత ఖర్చులతో వాహన సదుపాయం కల్పించిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి తన స్వంత ఖర్చుతో గున్ముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లి గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేర్చడానికి రెండు వాహనాలను సమాకూర్చారు. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గున్ముక్ల గ్రామం నుండి ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేనందువల్ల గత రెండు సంవత్సరాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా రవాణా సౌకర్యం కల్పించానని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సూచన మేరకు బాలురు మరియు బాలికలకు వేరువేరుగా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, యువకులు ప్రవీణ్ రెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హన్మిరెడ్డి, కృష్ణయ్య, గురునాథ్ రెడ్డి,నర్సిములు గౌడ్, రవి గౌడ్, రవి, శ్రీకాంత్, సతీష్, కళ్యాణ్, సోను, శివ, భరత్, నరేష్, నాని, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పది పరీక్షలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** శుక్రవారం 2024 -25 విద్యా సంవత్సర పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్ వివరాలు తెలియజేస్తూ, మొదటి రోజు రెగ్యులర్ విభాగంలో 12769 విద్యార్థులకు గాను 12730 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 39 మంది విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారని తెలిపారు. మొత్తం 99.69 హాజరు శాతం నమోదు అయింది. ప్రైవేట్ విభాగంలో 16 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఇద్దరు గైర్ హాజరయ్యారు. 87.50 హాజరు శాతం నమోదయిందని తెలిపారు .విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని డిఇఓ తెలిపారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని రెండు పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రెండు పరీక్ష కేంద్రాలలో 296 మంది విద్యార్థులు ఉన్నారు. తెలుగు పరీక్షకు టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ లో 180 మంది విద్యార్థులు ఉండగా ఒకరు గైరాజాలు అయినట్లు పరీక్ష సూపర్డెంట్ గా రామ్ సింగ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా రజాక్ లు తెలిపారు. జడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రం యందు116 మందికి ఒకరు గైర్హాజరు అయినట్లు సూపరెంట్ గా నరేందర్ రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారిగా శేఖర్ తెలిపారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 గంట లకు ప్రారంభమవుతుందని ఐదు నిమిషాలు ఆలస్యమైతే 9:35 లకు అనుమతి ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థి సకాలంలో హాజరు కావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షలు కొనసాగే సమయంలో లింగాలలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని యజమానులకు ఆదేశించారు. ఈసారి ప్రత్యేకంగా ప్రశ్నపత్రంలో క్యూఆర్ కోడ్ను ప్రవేశ పెట్టారు. ఈ కోడ్ ను స్కాన్ చేస్తే సీరియల్ నంబరు వస్తుంది. పేపర్ లీక్ అయితే అది ఎక్కడి నుంచి జరిగిందని వెంటనే గుర్తించే వీలుందని ఎంఈఓ బషీర్ అహ్మద్ తెలిపారు



**చారకొండ మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగిందని ఎంఈఓ ఝాన్సీ రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఝాన్సీ రాణి మాట్లాడుతూ 177 విద్యార్థులకు మొత్తం విద్యార్థుల పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శంషోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలో చిప్ సూపర్డెంట్ శ్రీనివాసులు డిపార్ట్మెంటల్ అధికారి మురళధర్ రెడ్డి ఉన్నారు.




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలలో పదోవ తరగతి విద్యార్థులు శుక్రవారం మొదటిరోజున తెలుగు పరీక్షను ప్రశాంతంగా వ్రాశారు. ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల దగ్గర పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డి ఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒక విద్యార్థి గైరాజరైనట్లు ఎంఈఓ భాస్కర్ సింగ్ తెలిపారు. సీఐ టి. శివకుమార్, ఎస్సై బి. సురేష్ లు పరీక్ష కేంద్రాల దగ్గర పర్యవేక్షణ చేశారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ

**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తాసిల్దార్ తిలక్ రెడ్డి పరిశీలించారు మొదటి రోజు రెండు కేంద్రాలలో సౌకర్యాలను ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు మొదటి సెంటర్లో 250 మంది రెండవ సెంటర్లో 175 మంది హాజరయ్యారని ఎవరు గైర్హాజర్ కాలేదని ఎంఈఓ తెలిపారు పరీక్ష సెంటర్లను ఎస్ఐ నరేష్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు



**కృష్ణ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ అధికారుల సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేంద్రం వద్ద సుమారు 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు ఉండకుండా , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరమైన చర్యలు తీసుకుని బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై నవీద్ తెలిపారు. కృష్ణ సెంటర్లో శుక్రవారం తొలి రోజు జరిగిన పది పరీక్షల్లో 280 మంది విద్యార్థులకు గాను 279 మంది విద్యార్థులు ,ఒక విద్యార్థికి లాంగ్వేజ్ మినహాయింపు మొదటి పరీక్షకు వంద శాతం విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ తెలిపారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపాయలు కోటి అందజేసిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీసు నందు ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మరణించినటువంటి ఇద్దరు కానిస్టేబుల్స్ 2009 బ్యాచ్ కి చెందిన కె రామస్వామి %ూా= ్రాజ% 1094 మరియు 2013 బ్యాచ్ కి చెందిన శ్రీను నాయక్ %ూజ% 3168 యొక్క కుటుంబాలకు నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో %ూదీ×% రీజినల్ మేనేజర్ సునీత మరియు ఎస్బిఐ నాగర్ కర్నూల్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ తో కలిసి రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి రామస్వామి కుటుంబానికి పోలీసు శాలరీ ప్యాకేజీ లో అకౌంట్ ఉన్నందున ఇన్సూరెన్స్ అమౌంట్ కోటి రూపాయలు అలాగే 436 ఇన్సూరెన్స్ చేసినందున రెండు లక్షల రూపాయలను అతని భార్య ఏ సత్యవతికి అందజేశారు , పాత్లవత్ శ్రీను నాయక్ కుటుంబానికి పోలీస్ శాలరీ ప్యాకేజీ లో అకౌంట్ ఉన్నందున ఇన్సూరెన్స్ అమౌంట్ 75 లక్షలను భార్య చంద్రకళ కు ఇవ్వడం జరిగింది , అలాగే వీరితోపాటు ఎస్బిఐ వట్టెం బ్రాంచ్ కస్టమర్ ఉల్లిగడ్డ శివుడు యొక్క భార్యకి యాక్సిడెంట్ మరణం కింద 20 లక్షల చెక్కును ఎస్పీ సమక్షంలో అందచేయడం జరిగిందని రీజినల్ మేనేజర్ సునీత తెలిపారు... జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ ఈ ఇన్సూరెన్స్ను పక్కాగా చేసుకొని ఉండాలని జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు జనరల్ పబ్లిక్ కూడా ఈ యొక్క ఇన్సూరెన్స్ను చేసుకుంటే ఏమైనా జరగరాని జరిగితే ఫ్యామిలీ రోడ్డు బారిన పడకుండా ఉంటుందని జిల్లా ఎస్పీ సూచించారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పి సిహెచ్ రామేశ్వర్ , ఏవో కృష్ణయ్య , ఎస్ బి సి ఐ నరసింహ , ఆర్ ఐ జగన్ , ఆర్ఎస్ఐ గౌస్ పాషా , పోలీస్ ఫ్యామిలీ లైజనర్ కానిస్టేబుల్ గోలి శ్రీనివాస్ అలాగే బ్యాంకు సిబ్బందితోపాటు రోడ్డు ప్రమాదాలలో మరణించినటువంటి వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ ఆఫీసర్స్ ఈ క్రింది యొక్క పాలసీలు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు 1. 2000 తోటి ఇన్సూరెన్స్ పాలసీ చేసుకుంటే యాక్సిడెంటల్ మరణం అయితే 40 లక్షలు వస్తాయి , 1000 తోటి పాలసీ చేసుకుంటే 20 లక్షల రూపాయలు వస్తాయని 2. 436 తోటి ఇన్సూరెన్స్ చేస్తే కేంద్ర మంత్రి యోగన కింద ఎలాంటి మరణం సంభవించిన 2 లక్షలు వస్తాయని 3. 20 తోటి ఇన్సూరెన్స్ చేస్తే కేంద్ర మంత్రి యోజన కింద యాక్సిడెంట్ మరణం సంభవిస్తే 2 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు ఏదైనా జరగరానిది జరిగితే మన కుటుంబం రోడ్డు బారిన పడకుండా ఉంటుందని ఈ పైన తెలిపిన ఇన్సూరెన్స్ పాలసీలని సంవత్సరానికి ఒకసారి మాత్రమే కట్టాల్సి ఉంటుందని జిల్లా ప్రజలు కూడా ఎవరైనా ఈ పాలసీలను చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ ఎస్బిఐ మేనేజర్ల సమక్షంలో తెలియజేశారు , ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత మాట్లాడుతూ ఎలాంటి ఇన్సూరెన్స్ పాలసీలు చేసిన పది రోజులలో అమౌంట్ క్లైమ్ చేసే విధంగా ఈ పాలసీలను రూపొందించామని తెలిపారు.

## సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని -అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ.వెంకటేశ్వర్లు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి రావాలని, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఎంఈఓ గణేష్ కుమార్, చీఫ్ సూపర్డెంట్లు ఆనంద్ రెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏఎన్ఎం లు, పోలీస్ సిబంది పాల్గొన్నారు

## పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు, ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

### - మొదటి రోజు 10557 మందికి గాను 10525 మంది హాజరు 29 మంది గైర్హాజర్

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే 10,557, మంది విద్యార్థుల కోసం 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 10525 విద్యార్థులు హాజరుకాగా 29 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించినట్లు, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, నిర్భయంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు శుక్రవారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం, దోమల పెంట ప్రభుత్వ ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని సదుపాయాలను పరిశీలిస్తూ, పరీక్షా కేంద్రంలోని అన్ని తరగతి గదులను పర్యవేక్షించిన కలెక్టర్, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను, త్రాగునీటి వసతిని, విద్యార్థులకు పరీక్షలు రాసే గదుల్లో గాలి, వెలుతురు విస్తరంగా అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

## డిమాండ్లు నెరవేర్చాలని వైద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని ఆయుష్ వైద్య ఆరోగ్యాధికారి ఆయేషాకి శుక్రవారం ఆశ వర్కర్లు తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపు ఉద్యోగ భద్రత, పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్,ఇన్సూరెన్స్, వీఆర్ఎస్, తదితర సమస్యలను ఎదుర్కొంటున్నామని, అదేవిధంగా పీఎం శ్రీ పథకం, మొబైల్ అంగన్వాడి సెంటర్ లను రాష్ట్రంలో రద్దు చేయాలని, అంగన్వాడీలకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 18000లు, ఉద్యోగ భద్రత తదితర తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీరు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు శ్రీదేవి, హైమావతి,శశికళ, పద్మ, లక్ష్మీ, శ్యామల, ప్రవళిక, మంజుల, కృష్ణవేణి, రాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పట్ల కాంగ్రెస్ నాయకుని ఉదారత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు తన సమస్యల పరిష్కారానికై శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు" మండుటెండల్లో" ధర్నా చేస్తుండగా,అటుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కేంద్రంలోని"అను డిజిటల్ ఫోటో స్టూడియో"నిర్వాహకులు,బి.ఆంజనేయులు వెంటనే స్పందించి,61మంది ఆశ వర్కర్లకు నిమ్మరసం అందించి తన గొప్ప మనస్సును చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు ఆంజనేయులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గండీడ్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మన్సూర్ పల్లి తండాలో 10 లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈ జీ ఎన్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ మండలంలో సిసి రోడ్ల నిర్మాణం గ్రామాలలో ప్రతి వీధిలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,చెన్న రెడ్డి, గండీడ్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత చిన్య నాయక్, గోగ్యానాయక్, చెన్య నాయక్,గెమ్యా నాయక్,జాన్యా నాయక్,గోపి బాయ్ పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**రాజాపూర్ మేజర్ న్యూస్.** ఎస్సీ వర్గీకరణ చట్టం శ్రమ ఫలం తెలుపుతూ, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య ఆధ్వర్యంలో మాదిగ నాయకులు పాలభిషేకం చేశారు.

## నా దారి రహదారి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ముదిరెడ్డిపల్లి చౌరస్తా నుండి అరబిందో తదితర కంపెనీలకు వెళ్లే ప్రైవేటు ఉద్యోగులు నిత్యం రాంగ్ రూట్లో వెళ్తున్నారు.నా దారి రహదారి అన్నట్టుంది.పై అధికారులు స్పందించి రోడ్డు నియమ, నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని స్థానికులు తెలిపారు.

## రేపు సాహితీ వేత్తలకు ఉగాది పురస్కారాలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్ ప్రమీల శక్తిపీఠం ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్తలకు, వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలకు ఉగాది పురస్కారాలు, మహిళా శక్తి పురస్కారాలు అందజేయనున్నట్టు తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జీ.శాంతా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో ఉదయం 9:30 గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నామని అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి చేసినవారికి పురస్కారాలు అందజేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం తోపాటు కె.బాలస్వామి రచించిన నమో శిల్పి పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డా. నామోజు బాలాచారి, ప్రముఖ కవయిత్రి చుక్కాయ పల్లి శ్రీదేవి, మాజీ జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,ప్రముఖ పద్య కవి డా. నలవోలు నరసింహా రెడ్డి, జాతీయ కవి పొద్దుటూరి ఎల్లారెడ్డి , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ రాజ్ గోపాల్ ప్రముఖ విద్యా వేత్త. లక్ష్మణ్ గౌడ్ హాజరు కానున్నట్లు తెలిపారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికై ఆశా వర్కర్ల ధర్నా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఆశా వర్కర్లు మాట్లాడుతూ ఆశావర్కర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, పెన్షనను నెలకు రూ.10వేలు చెల్లించాలని, రూ.18వేలు స్థిర వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆశాలకు గ్రూప్ ఇన్సూరెన్స రూ.50లక్షలు చేయాలని,ప్రభుత్వ ప్రసూతి సెలవులతో పాటు,లీవులు మంజూరు చేయాలని,18అంశాలతో కూడిన డిమాండ్ల వినతి పత్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన జూనియర్ డాక్టర్ శ్రీజ,ఆశా నోడల్ పిహెచ్ఎన్,సూపర్వైజర్ బాలమణిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ల అధ్యక్షులు నిర్మల, ప్రధానకార్యదర్శి జ్యోతి, కార్యదర్శి శ్రీమతమ్మ,పోమాల మంజుల, మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి : సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్:** శుక్రవారం చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా నాయకులను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని జిల్లా కమిటీ ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కార్యదర్శి కురుమూర్తి, కోశాధికారి చంద్రకాంత్, నాయకులు విష్ణువర్ధన్ ,జహంగీర్ జడ్చర్లలో జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య ,మున్నా ఆకుల వెంకటేష్, చింతకుంటలో జిల్లా నాయకులు వేణుగోపాల్, ఆంజనేయులుతోపాటు జిల్లాలో వివిధ మండలాల్లో సిఐటియు మండల నాయకులను చలో హైదరాబాద్ వెళ్లకుండా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కార్మికుల సమస్యల గురించి జీతాల పెంపుదల కోసం సమగ్ర చట్టం కోసం, లేబర్ కోడ్స్ రద్దు కోసం ,కనీస వేతనాల అమలుకై, పిఎఫ్ , ఈఎస్ఐ, బోనస్, గ్రాటిటీ,పెన్షన్ తదితర హక్కుల అమలుకై హైదరాబాదుకు వెళ్ళనీయకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడము, హౌస్ అరెస్టులు చేయడము, వెళుతున్న కార్యకర్తలను నిర్బంధించడం ప్రభుత్వానికి తగదన్నారు. తక్షణమే ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని ప్రభుత్వఓ ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇతవు పలికారు.

## హాస్పిటల్ ముందు ఆశ వర్కర్ల ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టం ప్రకారం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనాలను ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ ఫయాజ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆశా వర్కర్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు శాంతమ్మ, ఆశా వర్కర్లు రాజేశ్వరి, జయరాణి, సంధ్య, మేరీ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం : అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్:** ముదిరెడ్డిపల్లి గ్రామంలో చెన్నవెల్లి పెద్ద రాములు (57) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి



**వెల్దండ. మేజర్ న్యూస్.** ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ మండల ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు. ప్లకార్డులు పట్టుకొని ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గ్రామాల్లో ప్రతి నిత్యం ప్రజల ఆరోగ్యం బాగోగులు చూసుకుంటూన వెట్టి చాకిరి చేస్తున్న కనీస గుర్తింపు కు మార్చుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం గతంలో ఇస్తానన్న హామీలు అన్ని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న. ఆశా వర్కర్లు. బాలమణి .మంగమ్మ. సుజాత. యాదమ్మ. వసంత. భారతి. రోజా. లక్ష్మమ్మ .పద్మావతి. రాణి బాయి .తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల ముందస్తు అరెస్ట్



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని మత్స్యకారులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులుకేటాయించకపోవడంపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా మండలంలోని మత్స్యకారుల సంఘం నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో బైండోవర్ చేశారు. అరెస్టు అయినవారిలో డిండి ప్రాజెక్టు తిరుమలగిరి మత్స్యకారుల సొసైటీ చైర్మన్ మంతటి తిరుపతయ్య పోలం గోవర్ధన్ మందుల సైదులు కటికర్ల గోపాల్ రమేష్ సాయిబాబా తదితరులు ఉన్నారు.

## మత్స్యకారుల ముందస్తు అరెస్టు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడంపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా బిజినపల్లి మండల మత్సకారులను బిజినపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు వివిధ గ్రామాలకు చెందిన మత్సకార సంఘం ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా మత్సకార నాయకులు మాట్లాడుతూ మత్సకారులను బీసీ డీ నుండి బీసీ ఏకు చేర్చాలని మత్సకార సంఘం నాయకులు తుమ్మలల్లోజి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మత్సకార సంఘం జిల్లా డైరెక్టర్ ముస్కూరి బంగారయ్య వివిధ గ్రామాల మత్సకార నాయకులు తదితరులున్నారు

## అక్రమ అరెస్టులకు భయపడం



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఈ అక్రమ అరెస్టులకు భయపడమని ఓయూ విద్యార్థి నేత భీమ్ అన్నారు. ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాస్తారోకో లో భాగంగా శుక్రవారం మండలంలోని కున్సి గ్రామానికి చెందిన ఓయూ విద్యార్థి భీమ్ ను కృష్ణ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఓయూ విద్యార్థి మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డ అయినా ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు, ప్రదర్శనలు, ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలను నిషేధిస్తూ ఓయూ వీసి ప్రొఫెసర్ ఎం. కుమార్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఓయూలో వాయిస్ అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆక్సిజన్ సరఫరాను నిలిపివేసిన్నట్లే అని ఆవేదన వ్యక్తంచేశారు. బడ్జెట్ 2025-26 లో విద్యారంగానికి తక్కువ శాతం నిధులు కేటాయించడంపై ఆగ్రహించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమాలు, ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వేంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీలో ఉద్యమాలు, నిరసనలు, ధర్నాలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని భీమ్ హెచ్చరించారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు : ఎస్.పీ. జానకి



**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు పరిశీలించి సంబంధిత పోలీసు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాల పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పరీక్ష రాసే విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పోలీస్ విభాగం పూర్తి సహకారం అందించనుందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు.

## అడవుల విస్తీర్ణం పెంచుదాం




**కోస్గి మేజర్ న్యూస్:** విస్తృతంగా మొక్కలు నాటి వృక్షాలుగా ఎదిగేందుకు వీలుగా అడవుల విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందని యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయ కర్త వార్ల మల్లేశం అన్నారు.శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోస్గి మండలం మీర్జా పూర్ ఉన్నత పాఠశాలలో అడవుల సంరక్షణ ఆవశ్యకత అనే అంశం పై పాఠశాల ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవులకు ప్రధానంగా అవసరపడే గాలి, నీరు,ఆహారం అందించడం లో వృక్షాలు కీలక పాత్ర వహిస్తాయని గుర్తు చేశారు. ప్రాణవాయువు అందించే చెట్లను ప్రాణపదంగా చూసుకోవాలని సూచించారు. వర్షాలు కుర్పించడం లో వాతావరణన్నీ చల్ల బర్చడంలో చెట్లు ప్రధాన పాత్ర వహిస్తాయని అన్నారు. అడవులు ఎన్నో రకాల జీవులకు అవాసం కల్పించి జీవవైవిద్యం కాపాడతాయని అన్నారు. నేల కోతకు గురికాకుండా కాపాడి సారవంతంగా పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు చర్చవేదికలో పాల్గొని తమ కృషిని తెలిపారు. అంతకు ముందు పాఠశాలలోని మొక్కలకు కిచెన్ గార్డెన్ కు పాదులు తీసి నీరు అందించారు. తాము సేకరించిన అరుదైన విత్తనాలను ప్రదర్శించారు. విత్తన బంతులు పంచి పెట్టి అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణ కోసం కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిఎల్ఎ భూపరిహారంపై అభిప్రాయ సేకరణ



**చారకొండ: మేజర్ న్యూస్** మండలంలోని డిండి- నార్లపూర్ లిఫ్టు ఇరిగేషన్ లో భూములు కొల్పోతున్న సీర్సనగండ్ల దేవాలయ భూమి గత కొన్ని ఏళ్లగా సాగుచేస్తున్న రైతులు ఎవరికి భూపరిహారం అందించాలని విషయంపై శుక్రవారం చారకొండ మండలంలోని కమాల్ పూర్ లో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను అధ్యక్షతన డిండి - నార్లపూర్ ఎత్తిపోతల పథకం కాల్వ నిర్మాణంలో భూములు కోల్పయిన వారికి మంజూరైన భూపరిహారంపై గ్రామ సభ నిర్వహించారు. కమాల్ పూర్ శివారులో సీర్సనగండ్ల సీతారామచంద్రా స్వామి ఆలయానికి సంబంధించిన 51.32 ఎకరాల భూమి కాల్వ నిర్మాణంలో కోల్పోతుంది. ప్రభుత్వం భూపరిహారం ఎకరాకు రూ.5.30 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేసింది. ఈపరిహారం పంపిణీపై గ్రామ సభలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా భూములను కాపాడుకుంటు సాగుచేస్తు వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకే పరిహారం దక్కాలని కమాల్ పూర్ రైతులు . కాదు భూపట్టాలు తమ పేరున ఉన్నందున దేవాదాయ శాఖకు పరిహారం చెల్లించాలని దేవాదాయ అధికారులు వారుపట్టు పట్టారు. గ్రామ సభలో తహసీల్దార్ సునిత దేవాదాయ శాఖ ఎసి మదనేశ్వర్ రెడ్డి. దేవాదాయ తహసీల్దార్ గిరిధర్, ఆలయ చైర్మన్ రామశర్మ, ఈఓ అంజనేయులు, మేనేజర్ నిరంజన్, డిఎల్ఎ ఏఈ సుభాషినీ, ఆర్ ఐ భరత్ గౌడ్. కార్యదర్శి రవి, మాజీ జడ్పిటిసి భీముడు నాయక్. నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండకుండా బాలికలు వివాహం చేసుకోరాదు

### - ఫోక్సో చట్టం అమ్మాయిలు సద్వినియోగపరుచుకోవాలి - కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు తేదీ శుక్రవారంజువైనల్ జస్టిస్ బోర్డ్ నాగర్ కర్నూల్ నందు నిర్వహించిన నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ హాజరై మాట్లాడుతూ జువైనల్ జస్టిస్ యాక్ట్ ఆధారంగా జువైనల్ బోర్డు ఏర్పాటు అయిందని అన్నారు 18 సంవత్సరాల లోపు నేరం చేసిన బాల బాలికలందరినీ సాధారణ నేరస్తుల లాగా కాకుండా అబ్జర్వేషన్ హెూమ్ లో ఉంచి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి యొక్క నైపుణ్యాన్ని బట్టి వివిధ వృత్తుల్లో శిక్షణ ఇస్తారు 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలందరు బడిలో చదువుకోవాలి అని విద్యాహక్కు చట్టం చెబుతుంది బాలబాలికలకు ఏదైనా సమస్యలు ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకోవడం ద్వారా న్యాయం లభిస్తుంది అన్నారు చిన్నపిల్లలను ఫ్యాక్టరీలలో గనులలో 14 సంవత్సరాల వయస్సులోపు పిల్లలతో పని చేయించరాదు 6 నుంచి 14 సంవత్సరాలలోపు బాలబాలికలకు ప్రభుత్వం ఉచ్చిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందిస్తుంది బాల్యం యవ్వనం దోపిడీకి గురి కాకుండా బాలబాలికల కోసం గౌరవప్రద స్వేచ్ఛాయుత పరిస్థితులను వివిధ సౌకర్యాలను కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలి బాలబాలికలను అక్రమంగా రవాణా చేయరాదు అన్నారు శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా బాలికలు వివాహం చేసుకోరాదని ఒకవేళ ఎవరైనా బలవంతంగా వివాహం చేస్తే వారిపై చట్ట ప్రకారం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష వుంటుంది అన్నారు ఫోక్సో చట్టం అమ్మాయిలు సద్వినియోగపరుచుకొని లైంగిక వేధింపుల నుండి రక్షణ పొందాలని అన్నారు. ఇతర ఉచిత న్యాయ సలహాలు సూచనల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ ఖాజా అబ్దుల్ రహీమ్ పారా లీగల్ వాలంటీర్ పి. బాలస్వామి, బాల బాలికలు ,పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా గాంధీ రోడ్,క్రీస్తు జ్యోతి విద్యాలయం, భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం12785 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 12744 మంది హాజరై,99.68 హాజరు శాతం నమోదయ్యిందని,41 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు

## భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ .** నారాయణ పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ మరింత వేగం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ రెవెన్యూ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉట్కూర్ మండలం లోని దంతెన్ పల్లి గ్రామం లో భూసేకరణ కు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. అలాగే కోస్గి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ చర్చించారు. 22 మంది వేసిన రిట్ పిటిషన్ల పై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని కోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్ల కు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ పనులు, కోస్గి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీఓ రామచంద్ర నాయక్, ఆర్ అండ్ బీ డీఈ రాములు, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగ రాజు, తదితరులున్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం
## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్ ) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసిపదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తొలి రోజు పరీక్షకు వచ్చిన విద్యా ర్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం నమో దు ఉందని ఆయన కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావ రణ పరిస్థితుల దృష్ట్యా పరీక్ష లకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా జిల్లా యం త్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్, మద్దూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**